19-10-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - తండ్రి మిమ్మల్ని అన్ని ఇబ్బందుల నుండి విడిపించేందుకు వచ్చారు, మీరు ఇప్పుడు ఈ శోక వాటిక నుండి అశోక వాటికలోకి వెళ్తారు, ఈ విషయ వైతరణి నదిని దాటి వెళ్తారు"

ప్రశ్న:- స్మృతిలో కూర్చునే సమయంలో ఏ విషయం యొక్క విఘ్నం కలగదు మరియు ఏ విషయం యొక్క విఘ్నం కలుగుతుంది?

జవాబు:- స్మృతిలో కూర్చునే సమయంలో ఏ విధమైన శబ్దము యొక్క లేక గోల యొక్క విఘ్నం కలగదు, అది జ్ఞానంలో కలుగుతుంది కానీ స్మృతిలో మాయ యొక్క విఘ్నము తప్పకుండా కలుగుతుంది. మాయ స్మృతి యొక్క సమయంలోనే విఘ్నము కలిగిస్తుంది. అనేక రకాల సంకల్ప-వికల్పాలను తీసుకువస్తుంది, అందుకే బాబా అంటారు, పిల్లలూ, జాగ్రత్తగా ఉండండి. మాయ దెబ్బను తినకండి. శివబాబా, ఎవరైతే మీకు అపారమైన సుఖాన్ని ఇస్తారో, సర్వ సంబంధాల సాక్కిరిన్ గా ఉన్నారో - వారిని చాలా-చాలా ప్రేమతో స్మృతి చేయండి. స్మృతిలో వేగంగా పరుగు తీయండి.

గీతము:- ఓ రాత్రి ప్రయాణీకుడా...(రాత్ కే రాహీ...)

ఓంశాంతి. మధురాతి-మధురమైన పిల్లలు యాత్రలో ఉన్నారు. మామూలుగా ఎవరైతే కూర్చుని ఉంటారో, వారిని యాత్రలో ఉన్నారని ఏమైనా అంటారా. ఈ యాత్ర ఎంత అద్భుతమైనది. ఇది శాంతి యొక్క యాత్ర, శాంతిధామానికి వెళ్ళే యాత్ర. రావణ రాజ్యంలో గుటకలు మింగుతూ మరణించవలసి ఉంటుంది. సత్యవంతుడు, సావిత్రి యొక్క కథ ఒకటి ఉంది కదా - సావిత్రి, సత్యవంతుని ఆత్మను కాలుడి నుండి కూడా తిరిగి తీసుకువచ్చారు. వాస్తవానికి ఇటువంటి విషయమేమీ లేదు. ఇకపోతే, అర్ధకల్పము కాలుడు కబళిస్తాడు. అంతిమంలో గుటకలు మ్రింగుతారు కదా. రావణుడు, ఎవరినైతే సంవత్సరము-సంవత్సరము కాలుస్తూ ఉంటారో, అతను మన శత్రువు, ఇది తెలియదు. బాబా అంటారు, మిమ్మల్ని శోక వాటిక నుండి బయటకు తీసి అశోక వాటికలోకి తీసుకువెళ్ళేందుకు నేను వచ్చాను, అక్కడ గుటకలు మింగడము ఉండదు. ఇక్కడైతే అనేక రకాల ఇబ్బందులు ఉన్నాయి. తల్లి, తండ్రి, పతి, పిల్లల నుండి ఇబ్బందులకు గురి అవుతూ ఉంటారు. పతి వికారాలలో చిక్కుకునేలా చేస్తాడు. తండ్రి వచ్చి ఈ ఇబ్బందులు అన్నింటి నుండి విడిపిస్తారు మరియు కొత్త ప్రపంచంలోకి తీసుకువెళ్తారు. ఇప్పుడు ఆత్మ యొక్క రెక్కలు తెగిపోయాయి. ఆత్మ ఎగరలేదు. ఇక స్మృతి యాత్రను చేయలేదు. తప్పకుండా ఇది బుద్ధి యోగం యొక్క యాత్ర, మన్మనాభవ అని రాసి ఉంది కదా. దీని అర్థము, యాత్ర అని ఏమైనా భావిస్తారా. రాముడు వానర సైన్యాన్ని తీసుకున్నారు మరియు వానరులు వంతెనను నిర్మించాయి అని అంటారు. వానరులు వంతెనను ఎలా నిర్మిస్తాయి. మీ స్మృతి యాత్ర యొక్క వంతెన తయారవుతూ ఉంది, ఈ వంతెన ద్వారా మీరు విషయ వైతరణి నదిని దాటి వెళ్తారు. తండ్రి ఈ నదిలో ఈదడము నేర్పిస్తారు. వారు నావికుడు కదా. విషయ వైతరణి నది నుండి దాటించి శివాలయంలోకి తీసుకువెళ్తారు. అమృతాన్ని విడిచి విషాన్ని ఎందుకు సేవించాలి అని అంటారు. అందుకే జ్ఞానాన్ని అమృతము అని అంటారు. జ్ఞానం ద్వారా సద్గతి కలుగుతుంది. శాస్త్రాలను జ్ఞానము అని అనరు. అది భక్తి యొక్క సామగ్రి. శాస్త్రాలు చదవడం ద్వారా సత్యయుగం రాదు, సద్గతి జరగదు, అందుకే వాటిని జ్ఞానామృతము అని అనరు, అది భక్తి. జ్ఞానంలో మొదట 100 శాతం సద్గతి ఉంటుంది, ఆ తర్వాత మెల్ల-మెల్లగా కిందకు దిగుతారు. సత్యయుగంలో కూడా దుర్గతి ఉంటుంది అని అనరు, అక్కడ దుర్గతి యొక్క పేరు ఉండదు. కలియుగంలో అందరి దుర్గతి జరుగుతుంది.

మీకు తెలుసు, సర్వుల పైన దయ చూపించేవారు తండ్రి ఒక్కరే, వారినే శ్రీ-శ్రీ అని అంటారు. మళ్ళీ శ్రీ-శ్రీ అన్న టైటిల్ ను అందరికీ పెట్టేస్తారు. శ్రీ అని దేవతలను అంటారు. శ్రీ లక్ష్మీ-నారాయణ, శ్రీ రామ-సీత, కావున ఈ విధంగా శ్రీ గా తయారుచేసేవారిని శ్రీ శ్రీ అని అంటారు. మేము ఎప్పుడూ వికారాల్లోకి వెళ్ళము అని మీరు తండ్రి ఎదురుగా ప్రతిజ్ఞ చేస్తారు. ఒకవేళ ప్రతిజ్ఞ చేసి మళ్ళీ పొరపాటు చేసినట్లయితే తండ్రికి కుడి భుజం అయిన ధర్మరాజు కూడా కూర్చుని ఉన్నారు. ధర్మరాజు క్షమించరు. తండ్రి కూడా గుప్తముగా ఉన్నారు, జ్ఞానము కూడా గుప్తమైనది, పదవి కూడా గుప్తమైనది. ఇది కేవలం పిల్లలైన మీకే తెలుసు, మనకు శ్రీమతాన్ని ఇచ్చేవారు మనుష్యులెవ్వరూ కాలేరు. ప్రజాపిత బ్రహ్మా ద్వారా తండ్రి రచనను రచిస్తారు. ప్రజాపిత సూక్ష్మవతనంలోనైతే ఉండరు. తప్పకుండా ఇక్కడే ఉంటారు. పిల్లలైన మీరు అర్థం చేసుకున్నారు, బ్రహ్మా ఈ సమయంలో బ్రాహ్మణుడు, వీరికి భవిష్యత్తులో రాజ్యాధికారం లభిస్తుంది.

దేవతలు పతిత ప్రపంచంలో రాజ్యం చేయలేరు. కావున పాత ప్రపంచం యొక్క వినాశనం జరగాలి, వినాశనం కూడా తప్పకుండా జరగనున్నది. ఇప్పుడింకా కొద్దిగా ఆలస్యము ఉంది. ఇప్పుడు మీ కొత్త వృక్షానికి పూర్తిగా అంటు కట్టబడలేదు. ఇంతకుముందు త్వమేవ మాతాశ్చ పిత... అని పాడేవారు, అందరి ముందు ఈ మహిమను పాడుతూ ఉంటారు. ఏమీ అర్థం చేసుకోరు. అచ్ఛా, ఆలోచించండి, బ్రహ్మ తల్లి ఎలా అవ్వగలరు? లక్ష్మీ-నారాయణులకు కూడా వారి రాజ్యం నడుస్తుంది. మరి వారిని తల్లి-తండ్రి అని అనలేరు. కావున ఈ సమయంలో పరమపిత పరమాత్మ ప్రాక్టికల్ గా తల్లి-తండ్రి యొక్క పాత్రను అభినయిస్తున్నారు. మళ్ళీ భక్తి మార్గంలో మహిమను గాయనం చేయడం జరుగుతుంది. అందులోనూ మొట్టమొదట శివబాబాను నీవే తల్లివి, తండ్రివి అని అంటారు. ఆ తర్వాత లక్ష్మీ-నారాయణులను, సీతా-రాములను అందరినీ అంటూ ఉంటారు. కొంచెం కూడా తెలివి లేదు. శివబాబా సాక్కరిన్ వంటివారు. ఈ మనుష్యమాత్రులందరూ ఆసురీ మతముపై దుఃఖాన్నే ఇస్తారు మరియు అందరితో పోలిస్తే నేను అందరికన్నా ఎక్కువ సుఖాన్ని ఇస్తాను. నేను దాతను. నేను పిల్లలైన మీకు శ్రీమతాన్ని ఇస్తాను, పిల్లలూ, మీరు ఎంతగా స్మృతి యాత్రలో ఉంటారో, స్వదర్శన చక్రాన్ని తిప్పుతారో, కమల పుష్ప సమానంగా అవుతారో, అంతగా ఉన్నత పదవిని పొందుతారు. ఈ అలంకారాల యొక్క అర్థాన్ని ఎవరూ అర్థం చేయించలేరు. అలంకారాలను మీరే ధారణ చేస్తారు. గుర్తును విష్ణువుకి చూపించారు. మూడో నేత్రము కూడా దేవతలకు చూపించారు. వాస్తవానికి మూడవ నేత్రం కూడా మీకు లభిస్తుంది. త్రినేత్రి, త్రికాలదర్శి... ఈ పదాలు ఉన్నాయి కదా. వీటి అర్థం కూడా ఈ సమయంలో ఆత్మలైన మీ బుద్ధిలో ఉంది. ఆత్మ యొక్క బుద్ధిలోనే అన్నీ ఉంటాయి. నా కళ్ళు, ముక్కు, చెవులు అని కూడా శరీరము అనదు. ఇది నా శరీరం రూపీ మహలు అని ఆత్మ అంటుంది. ఆత్మనైన నాలో 84 జన్మల పాత్ర నిశ్చితమై ఉందని ఆత్మకు తెలిసింది. ఎన్ని గుప్తమైన విషయాలు. ఆత్మను రాకెట్ అని కూడా అంటారు, ఏ ఆత్మ అయితే శరీరము విడిచి లండన్ కు వెళ్ళాల్సి ఉంటుందో, అది క్షణంలో వెళ్ళిపోతుంది. వారు ఎంతో వేగవంతమైన రాకెట్ ను తయారుచేసారు, ఉదయం బయలుదేరితే సాయంత్రానికి చేరుకుంటారు. ఇంతకుముందు స్టీమరులో 3-4 నెలలు పట్టేది. ఇప్పుడు కూడా స్టీమరులో ఒక నెల పడుతుంది. విమానంలో ఒక రోజు పడుతుంది. కానీ ఆత్మ చాలా వేగవంతమైన రాకెట్, ఒక్క క్షణంలో చేరుకుంటుంది, దానిని ఎవరూ చూడలేరు. ఆత్మ అయిన మీకు ఆల్రౌండ్ పాత్ర ఉంది. అచ్ఛా, పరమాత్మ పాత్ర ఏమిటి? ద్వాపరం నుండి నాకు సాక్షాత్కారం చేయించే పాత్ర ఉంది, ఎవరెవరు ఏ భావనతో నన్ను స్మృతి చేస్తారో, వారి మనోకామనలను పూర్తి చేస్తాను. ఇప్పుడు నాది జ్ఞానాన్ని ఇచ్చే పాత్ర, పతితులను పావనంగా చేసే పాత్ర. మిమ్మల్ని మాస్టర్ నాలెడ్జ్ ఫుల్ గా, గాడ్ పిల్లలైన మాస్టర్ గాడ్ గా తయారుచేస్తాను. ఎవరైతే కల్పక్రితము పురుషార్థం చేసారో, వారే చేస్తారు. పిల్లలంటారు, కల్పక్రితము వచ్చాము, ఇప్పుడు మళ్ళీ వారసత్వాన్ని తీసుకుంటున్నాము. ఎవరి వద్దకు? తల్లి తండ్రుల వద్దకు వచ్చారు. సరస్వతి అందరికీ తల్లి. వారికి తల్లి ఈ బ్రహ్మ. వీరికి తల్లి అంటూ ఎవరూ లేరు. శివబాబా స్వయంగా అంటారు, నీవు నా పత్నివి, అప్పుడు నేను అంటాను, పతి లేకుండా భోజనం నేను ఎలా తింటాను. అచ్ఛా, శివబాబా మరియు నేను ఇరువురము కలిసి తింటాము. నషా అయితే ఉంటుంది కదా. మీరు కూడా స్వయముగా అంటారు, బాబా మధ్యవర్తిగా అయి వచ్చారు, వారితో నిశ్చితార్థము చేయించుకోవడానికి. మీరు శ్రీమతంపై అందరికీ పరమాత్మతో నిశ్చితార్థం చేయిస్తారు. పండితులు వికారాలనే కంకణము ఏదైతే కట్టారో, దానిని తండ్రి క్యాన్సిల్ చేయిస్తారు. తండ్రి అంటారు, మీరు జ్ఞాన చితిపై కూర్చున్నట్లయితే తెల్లగా అవుతారు. మీరు కామ చితిపై కూర్చొని నల్ల ముఖం ఎందుకు చేసుకుంటారు! శ్యామ-సుందరుడు యొక్క అర్థము మీకు తెలుసు. శ్రీకృష్ణుడు సుందరమైనవారు, ఇప్పుడైతే వారు కూడా శ్యామముగా ఉన్నారు. ఇప్పుడు తండ్రి వచ్చి తమ పరిచయాన్ని ఇచ్చారు.

మీరు పతిత-పావనుడైన గాడ్ ఫాదర్ యొక్క విద్యార్థులు. కావున ఇది పాఠశాల. పాఠశాలలో చదువు ఉంటుంది, శ్రమ చేయాల్సి ఉంటుంది మరియు ఆ సత్సంగాలలో శ్రమ ఉండదు. అక్కడైతే గీతను విని, గ్రంథ్ ను విని తర్వాత ఇంటికి వెళ్తారు. పవిత్రంగా అవ్వండి, యాత్ర చేయండి అని అక్కడ ఏమైనా అంటారా. ముున్ముందు ఈ దైహిక యాత్రలు మొదలైనవన్నీ ఆగిపోతాయి. మంచు పడినట్లయితే లేక ఆక్సిడెంట్ జరిగినట్లయితే ఎవ్వరూ వెళ్ళరు ఎందుకంటే మీ యాత్ర తీవ్రమవుతూ ఉంటుంది. మన యాత్ర శివాలయం వైపు ఉంది. మొదట శివ పురి అయిన శివాలయంలోకి వెళ్తారు. తర్వాత శివుని చేత స్థాపించబడిన పురి అయిన శివాలయము (స్వర్గం)లోకి వెళ్తారు. శివపురి మరియు విష్ణుపురి, రెండింటినీ శివాలయము అని అంటారు ఎందుకంటే ముక్తి-జీవన్ముక్తి రెండింటినీ శివబాబాయే ఇస్తారు. కావున సత్యయుగీ దైవీ వంశాన్ని శివబాబా స్థాపన చేస్తారు.

అచ్ఛా - స్మృతిలో శబ్దము యొక్క విఘ్నము కలగదు. జ్ఞానము వినడంలో శబ్దం యొక్క విఘ్నము కలుగుతుంది.

మనుష్యులైతే శాంతిగా ఉండండి, లేదంటే స్మృతిలో విఘ్నము కలుగుతుంది అని అంటారు. కానీ యోగములో శబ్దము విఘ్నము కలిగించదు. మాయ విఘ్నము కలిగిస్తుంది. పిల్లలతో మాయ యొక్క యుద్ధం ఉంది. పిల్లలు యుద్ధ మైదానంలో ఓడిపోకూడదు. మాయ అయితే దెబ్బలు వేస్తూ ఉంటుంది. మాయ ముక్కుపై దెబ్బ వేసింది అంటే ఇక పడిపోతారు. మళ్ళీ నిలబడతారు, మళ్ళీ ముక్కుపై దెబ్బ వేస్తే పడిపోతారు. కనుక తండ్రి అంటారు, ఈ మాయ కామం, క్రోధం అనే దెబ్బలు వేస్తుంది, వీటి నుండి మీరు చాలా-చాలా జాగ్రత్తగా ఉండాలి. దెబ్బలు తినకూడదు.

అచ్ఛా - మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. జ్ఞానం యొక్క అలంకారాలన్నింటినీ ధారణ చేసి స్వదర్శన చక్రధారి, త్రినేత్రి, త్రికాలదర్శి అనగా మాస్టర్ గాడ్ గా అవ్వాలి.

2. తండ్రికి కుడి భుజమైన ధర్మరాజును స్మృతిలో ఉంచుకొని ఏ వికర్మలు చేయకూడదు. పావనంగా అయ్యే ప్రతిజ్ఞను చేసి వికారాల్లోకి వెళ్ళకూడదు.

వరదానము:- దృఢ ప్రతిజ్ఞ ద్వారా నిర్లక్ష్యమనే లూజ్ స్క్రూ ను టైట్ చేసే తీవ్ర పురుషార్థీ భవ

ప్రతిజ్ఞలో లూజ్ అయ్యేందుకు మూల కారణము - నిర్లక్ష్యము. ఎలాగైతే ఎంత పెద్ద మెషినరీ అయినా కానీ ఒక చిన్న స్క్రూ లూజ్ అయితే మొత్తం మెషీన్ ను పనికి రాకుండా చేస్తుంది, అలాగే ప్రతిజ్ఞను పూర్తి చేసేందుకు ప్లాను చాలా బాగా తయారుచేస్తారు, పురుషార్థం కూడా చేస్తారు కానీ పురుషార్థాన్ని లేక ప్లానును బలహీనపరచే స్క్రూ ఒక్కటే - నిర్లక్ష్యము. అది కొత్త-కొత్త రూపంలో వస్తుంది. ఈ లూజ్ స్క్రూ నే టైట్ చేయండి. నేను తండ్రి సమానంగా అవ్వాల్సిందే - ఈ దృఢ సంకల్పంతో తీవ్ర పురుషార్థులుగా అవుతారు.

స్లోగన్:- అనంతమైన వైరాగ్య వృత్తియే సమయం యొక్క సమీపతకు పునాది.

మాతేశ్వరిగారి అమూల్యమైన మహావాక్యాలు

ఇప్పుడైతే ఈ మొత్తం ప్రపంచానికి తెలుసు, పరమాత్మ ఒక్కరే, ఆ పరమాత్మను కొందరు శక్తి అని నమ్ముతారు, కొందరు ప్రకృతి అని అంటారు కావున ఏదో ఒక రూపంలో తప్పకుండా వారిని నమ్ముతారు. ఏ వస్తువునైతే నమ్ముతారో, తప్పకుండా ఆ వస్తువు ఏదో ఉంటుంది, అప్పుడే దానికి పేరు ఉంటుంది కానీ ఆ ఒక్క వస్తువు గురించి ఈ ప్రపంచంలో ఎంతమంది మనుష్యులైతే ఉన్నారో అన్ని మతాలు ఉన్నాయి, కానీ వస్తువైతే ఒక్కటే ఉంటుంది. అందులో ముఖ్యంగా నాలుగు అభిప్రాయాలను వినిపిస్తారు - కొందరు ఈశ్వరుడు సర్వత్రా ఉన్నారని అంటారు, మరికొందరు బ్రహ్మమే సర్వత్రా ఉంది అని అంటారు, సర్వత్రా బ్రహ్మమే బ్రహ్మము అని అంటారు. కొందరు ఈశ్వరుడు సత్యము, మాయ మిథ్య అని అంటారు, మరికొందరు ఈశ్వరుడు లేనే లేరు, అంతా ప్రకృతే ప్రకృతి అని అంటారు. వారు ఈశ్వరుడిని నమ్మరు. ఇప్పుడు ఇన్ని అభిప్రాయాలు ఉన్నాయి. జగత్తు అంటే ప్రకృతి, అంతేకానీ, ఇంకేమీ లేదు అని వారు భావిస్తారు. ఇప్పుడు చూడండి, జగత్తును నమ్ముతారు కానీ ఏ పరమాత్మ అయితే జగత్తును రచించారో, ఆ జగత్తు యొక్క యజమానిని నమ్మరు! ప్రపంచంలో ఎంతమంది మనుష్యులైతే ఉన్నారో, వారివి అన్ని మతాలు ఉన్నాయి, చివరికి ఈ మతాలన్నింటి యొక్క నిర్ణయం స్వయం పరమాత్మ వచ్చి తీసుకుంటారు. ఈ మొత్తం జగత్తు గురించి పరమాత్మ వచ్చి నిర్ణయము తీసుకుంటారు లేక ఎవరైతే సర్వోత్తమునిగా, శక్తివంతునిగా ఉంటారో, వారే తమ రచన యొక్క నిర్ణయాన్ని విస్తారపూర్వకంగా అర్థం చేయిస్తారు, వారే మనకు రచయిత యొక్క పరిచయాన్ని కూడా ఇస్తారు మరియు తమ రచన యొక్క పరిచయాన్ని కూడా ఇస్తారు.

చాలామంది మనుష్యులు ఇటువంటి ప్రశ్నలు అడుగుతారు, మనము ఆత్మలము అని మనకు ఋజువు ఏమిటి. ఇప్పుడు దీనిపై అర్థం చేయించడం జరుగుతుంది, మనం ఎప్పుడైతే, ఆత్మనైన నేను ఆ పరమాత్ముని సంతానాన్ని అని అంటామో, ఇప్పుడు ఇది తమను తాము ప్రశ్నించుకునే విషయము. మనం రోజంతా ఏదైతే నేను, నేను అని అంటూ

ఉంటామో, అది ఏ శక్తి మరియు ఎవరినైతే మనం స్మృతి చేస్తామో వారు మనకు ఏమవుతారు? ఎప్పుడైనా ఎవరినైనా స్మృతి చేసేటప్పుడు తప్పకుండా ఆత్మలమైన మనకు వారి ద్వారా ఏదో కావాలి, అన్ని వేళలా వారి స్మృతి ఉండడం ద్వారానే మనకు వారి ద్వారా ప్రాప్తి కలుగుతుంది. చూడండి, మనుష్యులు ఏదైతే చేస్తారో తప్పకుండా మనసులో ఏదో ఒక శుభమైన కోరిక ఉంటుంది, కొందరికి సుఖం యొక్క, కొందరికి శాంతి యొక్క కోరిక ఉంటుంది కావున ఎప్పుడైతే కోరిక ఉత్పన్నమవుతుందో, తప్పకుండా అప్పుడు తీసుకునేవారు ఎవరో ఉంటారు మరియు ఎవరి ద్వారా ఆ కోరిక పూర్తవుతుందో తప్పకుండా ఇచ్చేవారు ఎవరో ఉంటారు, కావుననే వారిని స్మృతి చేయడం జరుగుతుంది. ఇప్పుడు ఈ రహస్యాన్ని పూర్తి రీతిలో అర్థం చేసుకోవాలి, వారు ఎవరు? ఈ మాట్లాడే శక్తి స్వయం నేను ఆత్మను, దాని ఆకారము జ్యోతిర్బిందువు వలె ఉంటుంది, మనుష్యులు స్థూల శరీరాన్ని వదిలినప్పుడు ఆత్మ వెళ్ళిపోతుంది. అది ఈ కనులకు కనిపించదు, ఇప్పుడు దీని ద్వారా నిరూపించబడుతుంది, ఆత్మకు స్థూల ఆకారం లేదు కానీ మనుష్యులు ఆత్మ వెళ్ళిపోయిందని తప్పకుండా అనుభవం చేసుకుంటారు. మనం దానిని ఆత్మ అనే అంటాము, ఆత్మ జ్యోతి స్వరూపము, మరి తప్పకుండా ఆ ఆత్మకు జన్మనిచ్చేటువంటి పరమాత్మ రూపం కూడా ఆత్మ రూపం వలె ఉంటుంది, ఎవరు ఎలా ఉంటారో వారి సంతానము కూడా అలాగే ఉంటుంది. మరి ఆత్మలమైన మనం ఆ పరమాత్మను, వారు ఆత్మలమైన మనందరి కన్నా శ్రేష్ఠమైనవారు అని ఎందుకంటాము. ఎందుకంటే వారిపై మాయ యొక్క ఎటువంటి ప్రభావం ఉండదు. ఇకపోతే, ఆత్మలమైన మనపై మాయ యొక్క ప్రభావం తప్పకుండా ఉంటుంది ఎందుకంటే మనం జనన మరణాల చక్రంలోకి వస్తాము. ఇప్పుడు ఇదే ఆత్మ మరియు పరమాత్మకు మధ్యనున్న వ్యత్యాసము. అచ్ఛా. ఓం శాంతి.